# REVIEW 3

## Lesson 18

### గుడి – బడి

మా ఊళ్ళో ఒక గుడి ఉంది.
ఆ గుడి చుట్టూతోటుంది
ఆ గుళ్లో ఒక బొమ్ముంది – ఆ
బొమ్మకు ప్రాణం పదిమంది.

మా ఊళ్లో ఒక బడి ఉంది
ఆ బడి చుట్టూతోటుంది
ఆ బడిలో ఒకరున్నారు – ఆ
బడి పిల్లలకు మాష్టారు.

గుళ్లో రోజూ నైవేద్యం
ఊళ్లో లేదు ఐకమత్యం
ఊళ్లో పెద్దలు ప్రతిసాయంత్రం

### TEMPLE AND SCHOOL

A temple in our town,
A garden around the temple,
An idol in the temple,
Its life is the people.

A school in our town,
Around it a garden,
One is there in the school,
He, pupils' teacher in the school.

Offerings in the temple daily,
But people have no unity,
Elders every evening,

గుళ్లో తీరిక కాలక్షేపం
వాళ్లకు లేవు పనులు పాటలు
వాళ్లకు కావాలి అందరి మాటలు

In the temple while away
As they spend time gay
Into others' problems interfering.

మా ఊళ్లో ఒక గుడి ఉంది
ఆ గుడి చుట్టూతోటుంది
ఆ గుళ్లో ఒక బొమ్ముంది – ఆ
బొమ్మకు ప్రాణం పదిమంది.

As temple in our town,
A garden around the temple,
An idol in the temple,
Its life is the people.

ఆ బడి తోట
    రంగుల పూలు
బడిలో పిల్లల వేడుకలు
ఆ బడిపంతులు బోధనలు
పిల్లల భావికి నిచ్చెనలు
ప్రతిసాయంత్రం ఆటలు పాటలు
ఉజ్వల భావికి పూల బాటలు

Colourful blossoms in the garden
    of the school,
Mirth children make in the school.
Preaches the teacher
For the pupils' future
Every evening sports gay.
A bright future's successful way.

మా ఊళ్లో ఒక బడి ఉంది
ఆ బడి చుట్టూతోటుంది
ఆ బడిలో ఒకరున్నారు – ఆ
బడి పిల్లలకు మాష్టారు.

A school in our town,
Around it a garden,
One is there in the school,
He, pupils' teacher in the school.

గుళ్లో తీరిక కాలక్షేపం
బళ్లో చదువుల మనోవికాసం
గుళ్లో రోజూ అర్చనలు
బళ్లో భావికి నిచ్చెనలు
గుడి కావాలా
    బడికావాలా?
ఏం కావాలి మీకు?

People spend time in the temple,
School to uplift the pupils
Services in the temple,
School providing future to pupils
Temple or school which one do
    you choose?
Which one you choose?

| | |
|---|---|
| కాలక్షేపం మాకొద్దు | We want time not to waste |
| ఒడలు మెదడులకు పనిముద్దు | For body and mind work is taste |
| కాలక్షేపం మాకొద్దు | We want time not to waste. |
| ఒడలు మెదడులకు పనిముద్దు. | For body and mind work is taste. |
| మా ఊళ్లో ఒక గుడి వుంది | A temple in our town, |
| మా ఊళ్లో ఒక బడి వుంది | A school in our town, |
| మా ఊళ్లో ఒక గుడి వుంది | A temple in our town, |
| మా ఊళ్లో ఒక బడి వుంది. | A school in our town. |

## Exercises

**a.** Fill up the blanks with ఉన్నది/ఉన్నాయి/ఉన్నాడు/ఉన్నావు/ఉన్నారు/ఉన్నాం/ఉన్నాను.

1. సుగుణ నిన్న సాయంత్రం ఇక్కడ .....
2. మాష్టరుగారు క్లాసులో .........
3. ఆ గదిలో ఒక పిల్లి ........
4. నిన్న సాయంత్రం ఆరుగంటలకు నేను కాలేజీలో ..........
5. మీరు ఇప్పుడు మైసూరులో ....... కదూ?
6. నా దగ్గర పది రూపాయలు .........
7. నువ్వు నిన్న అక్కడ ........
8. మేం హాస్టల్లో .........
9. రవి ఇక్కడ .........
10. వాళ్లిద్దరూ అటుమొన్నరాత్రి హాస్టల్లో .......
11. మనం ఆ రోజు విజయవాడలో......

**b.** Rewrite all the sentences of a. above using the negative forms of the verbs.

**c.** Fill up the blanks with కు or కి

1. ఇవ్వాళ మా ........... పాలు కావాలి.
2. ఇప్పుడు రవి .......... టీ కావాలి.
3. ఆ పాప ........ కాఫీ ఒద్దు.
4. ఈ అమ్మాయి ...... ఏం కావాలి?

**d.** Fill up the blanks with లేదు or లేవు.

1. ఈ సీసాలో మందు .........
2. ఈ హోటల్లో పాలు .........
3. నా దగ్గర మంచినీళ్లు ...........
4. మన యింట్లో టీ ..........

**e.** Rewrite the following sentences using అలవాటు or అలవాటు లేదు without changing the meaning.

1. శర్మకు రోజూ కాఫీ కావాలి.
2. సుశీలకు రోజూ కాఫీ అక్కర్లేదు.
3. శారద తమ్ముడికి రోజూ పాలు అక్కర్లేదు.
4. అతనికి టీ కావాలి.

**f.** Fill up the blanks with plural forms of the nouns given in the parentheses.

1. మా వూరు ఇక్కణ్ణించి ఇరవై .....(మైలు)
2. మా వూళ్ళో నాలుగు ..... (స్కూలు) ఉన్నాయి.
3. మా వూరికి ....... (రైలు) లేవు.
4. రెండు ....... (పగలు) రెండు ...... (రాత్రి) అంటే రెండు రోజులు.

**g.** Fill up the blanks using తియ్యగా/చప్పగా/చేదుగా/వేడిగా

1. ఈ కాఫీలో పంచదార లేదు; .......ఉంది.
2. ఈ పాలలో పంచదార లేదు; ...... ఉన్నాయి.
3. ఈ పాలు చల్లగా ఉన్నాయి; ..... లేవు.
4. ఈ పాలు చప్పగా ఉన్నాయి; ..... లేవు.

**h.** Fill up the blanks with కావాలి/అక్కర్లేదు.

1. శర్మకు జ్వరం లేదు. మందు.........
2. సుబ్బారావుకు రెండేళ్లు. రైల్లో టిక్కెట్టు .........
3. నాకు పాలు కావాలి; శర్మకు కూడా .......
4. నా దగ్గర కలం లేదు. నీ కలం నాకు......

**i.** Answer the follwing questions as shown in the model.

**Model (i)**

ఇప్పుడు క్లాసులో ఎవరున్నారు?
ఇప్పుడు క్లాసులో ఎవరూ లేరు.

1. శర్మ దగ్గర ఏమున్నాయి?
2. సుశీలకు ఏం కావాలి?
3. మీ యింట్లో ఎవరున్నారు?
4. నీకు ఏది కావాలి? ఈ కలమా? ఆ కలమా?

**Model (ii)**

నీకు పది రూపాయలు కావాలా? (నాలుగు)
పది రూపాయలు అక్కర్లేదు, నాలుగు రూపాయలు చాలు.

1. శర్మకు రెండు కాయితాలు కావాలా? (ఒక)
2. రమకు బోర్నవీటా కావాలా? (టీ)
3. సుశీలకు టిఫిను కావాలా? (కాఫీ)

**j.** Answer the follwing questions.

1. మీ ఊరికి ఇక్కణ్ణించి ఎన్ని రోజుల ప్రయాణం?
2. మీకు రోజూ రాత్రి పది గంటలకు కాఫీ అలవాటు ఉన్నదా?
3. ఇప్పుడు మీరు ఏ ఊళ్లో ఉన్నారు?

**k.** Write Telugu words for the following numbers.

796 304 987 1000 382 176 104 100

**l.** Give the negative forms of the follwing.

| | | |
|---|---|---|
| రా! | చదువు! | జరగండి! |
| ఇవ్వు! | వెతుకు! | వెయ్యండి! |

## VOCABULARY

| | | | |
|---|---|---|---|
| చుట్టూ | around | పంతులు | teacher |
| తోట | garden | బోధన | teaching |
| ప్రాణం | life | భావి | future |
| బడి | school | నిచ్చెన | ladder |
| రోజూ | daily | ఆట | play; game |
| నైవేద్యం | offering | ఉజ్వల | bright |
| ఐకమత్యం | unity | బాట | path |
| ప్రతి | every | మనోవికాసం | mental enlightenment |
| తీరిక | leisure | అర్చన | worship |
| కాలక్షేపం | whiling away the time | మెదడు | mind |
| పని | work | ఒడలు | body |
| మాట | word | ముద్దు | pretty |
| వేడుక | mirth; merriment | | |